www.methukuseema news
Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం
తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :01 | శుక్రవారం | 04 అక్టోబర్ 2024

Published from : Hyderabad,Sanagareddy,Warangal,Nalgonda,Nizamabad,Kammam
పేజీలు :05 వేల :05

మెతుకు సీమ
నిత్యం - ప్రజల పక్షం తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయట పెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలనా కథనాలకు కేరాఫ్ గా నిలిచిన ' మెతుకు సీమ '
విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలంగా దూసుకెళ్తున్న ' మెతుకు సీమ '
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా,
నియోజకవర్గం జిల్లాల వారిగా విలేకరులు కావలెను.
9032793832 , 8848667610

# ఒకే కార్డుతో అన్ని సేవలు



2

అందరికీ సంక్షేమ పథకాల కోసమే డిజిటల్ కార్డులు - ఇది కుటుంబానికి రక్షణ కవచంగా పనిచేస్తుంది - ఫ్యామిలీ కార్డు ఉంటే రేషన్ ఎక్కడైనా తీసుకోవచ్చు గతప్రభుత్వంలో రేషన్ కార్డు కోసం పదేళ్లు కార్యాలయాల చుట్టూ తిరిగివేసారిన ప్రజలు - హైడ్రాపై అఖిలపక్షం ఏర్పాటు చేస్తాం వచ్చి సూచనలు, సలహాలు ఇవ్వండి - పదేళ్ల పాటు అప్పులు .. తిప్పలు తప్ప మరోటి లేదు. నిర్వాసితులకు డబుల్ ఇళ్లకంటే ప్రత్యామ్నాయం ఏముంటుంది? - పదేళ్లపాటు కంటోన్మెంట్ను ఎందుక పట్టించుకోలే మూసీ వల్ల నల్గొండ ప్రజలు విషాన్ని మింగుతున్నారు - కంటోన్మెంట్లో డిజిటల్ కార్డులను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

## మతాలకు అతీతంగా దేశ ప్రతిష్టను పెంచేది క్రీడాకారులే

- ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత క్రీడలను నిర్లక్ష్యం చేశారు.
- సీఎం కప్ క్రీడా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2



హైదరాబాద్,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : యువత వ్యసనాల వైపు వెళ్లొద్దు. వ్యసనాలు జీవితంలో మిమ్మల్ని ఏ తీరానికి చేర్చలేవు. తల్లిదండ్రులకు దుఃఖం తప్ప. మీ కుటుంబానికి కష్టాలు తప్ప. అదే క్రీడల్లో రాణిస్తే మీ జీవితంలో గొప్ప వ్యక్తులుగా గుర్తింపు పొందడమే కాకుండా మీ కుటుంబానికి గౌరవం తెస్తారు. అంతే కాకుండా దేశ ప్రతిష్టను ప్రపంచంలోనే ఇనుమడించే క్రీడాకారులుగా రాణిస్తారు.

## సమంత విషయంలో నా మాటలు తప్పే కానీ...

### - కొండా సురేఖ

2



- విడాకులకు కారణాలేమిటో ఎవరూ బయటకు చెప్పలేదన్న మంత్రి
- నాగార్జున కుటుంబం లేదా సమంత కారణాలు వెల్లడించలేదన్న మంత్రి
- పరిశ్రమ నుంచి వచ్చిన అంతర్గత సమాచారాన్నే చెప్పానన్న సురేఖ

## కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి, కేవీపీ ఫామ్ హౌస్‌లను కూల్చవద్దా?

2

- ఫామ్ హౌస్‌లు కూల్చుతామనే పేదలను అడ్డుపెట్టుకొని ధర్నా చేస్తున్నారని విమర్శ
- మూసీని అడ్డుపెట్టుకొని ఎంతకాలం బతుకుతారని నిలదీత
- హైడ్రా విషయంలో అసెంబ్లీలో చర్చ జరిగిందన్న సీఎం



## సీఎం రేవంత్ రెడ్డికి ఈటల రాజేందర్ సవాల్

- రేవంత్ రెడ్డి పాలన బాగుందని ప్రజలు అంటే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్
- సీఎం మంచి పని చేస్తున్నారని అంటే ముక్కు నేలకు రాస్తానన్న ఈటల
- ఎలాంటి భద్రత లేకుండా మూసీ ప్రాంతానికి వెళ్దామా? అని నిలదీత



హైదరాబాద్,అక్టోబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన బాగుందని ప్రజలు అంటే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ చేశారు. సీఎం మంచి పని చేస్తున్నారని ప్రజలు మెచ్చుకుంటే ముక్కు నేలకు కూడా రాస్తానన్నారు. ఉప్పల్, రామంతాపూర్, అంబర్ పేట.... ఇలా ఎక్కడకు రమ్మని సీఎం చెప్పినా తాను సిద్ధమన్నారు. హరీశ్ రావు ఏదో రాసిస్తే తాను మాట్లాడుతానని కాంగ్రెస్ నేతలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎలాంటి భద్రత లేకుండా మూసీ పరీవాహక ప్రజల వద్దకు వెళదామా? అని నిలదీశారు.

## రఘునందన్ రావు ఫిర్యాదు... కేటీఆర్, హరీశ్ రావుపై కేసు నమోదు


- బీఆర్ఎస్ నేతలతో పాటు పలు యూట్యూబ్ ఛానళ్లపై ఫిర్యాదు
- కేసు నమోదు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు
- దర్యాప్తు చేస్తున్న పోలీసులు

2



## పంచాయతీ ఓటర్ల తుది జాబితా ప్రకటించిన

### - రాష్ట్ర ఎన్నికల సంఘం




హైదరాబాద్,అక్టోబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఈసీ కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా ఇవాళ ఎన్నికల సంఘం గ్రామ పంచాయతీ ఓటర్ల తుది జాబితాను విడుదల చేసింది. మొత్తంగా 12,867 గ్రామ పంచాయతీలలో 1,13,722 వార్డుల్లో 1,67,33,584 మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొంది. వీరిలో 82,04,518 పురుషులు, 85,28,573 మహిళలు, 493 ఇతర ఓటర్లు ఉన్నట్లు తెలిపింది.అత్యధికంగా నల్గొండ జిల్లాలో 10,42,545 మంది ఓటర్లు, అత్యల్పంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 64,397 మంది ఓటర్లు ఉన్నారు.

# ఒకే కార్డుతో అన్ని సేవలు

హైదరాబాద్,అక్టోబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను సక్రమంగా, మరింత సమర్థవంతంగా అమలు చేయడానికే ఫ్యామిలీ డిజిటల్ కార్డులు జారీ చేస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. వన్ స్టేట్ వన్ కార్డు ఆలోచనతో చేపట్టిన ఈ బహుళ ప్రయోజన కార్డుల జారీ ప్రక్రియను ప్రజలంతా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పనకు సంబంధించిన సర్వే పత్రాలను సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని సిఖ్ విలేజ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రిగారు లాంఛనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రాధాన్యతను ముఖ్యమంత్రి వివరించారు. రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ, రైతు బీమా, రైతు భరోసా, షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్ వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు 30 శాఖలు 30 రకాలుగా సమాచారం సేకరించడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయి. అలా కాకుండా అర్హులైన వారందరూ ఒకే కార్డు ద్వారా ఈ సేవలు పొందడానికి వీలుగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు అందజేస్తారు. ఇందుకోసం 3 నుంచి 7 వ తేదీ వరకు పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించాం. ప్రతిపక్షాలు దీనిపై ఎవైనా సూచనలు, సలహాలు ఉంటే ఇవ్వాలి. కుటుంబంలో సభ్యులు పెరిగినందున ప్రజలంతా కుటుంబ డిజిటల్ కార్డు కోసం వివరాలను నమోదు చేయించుకోవాలి. ఇందులో అవసరమైన మార్పుచేర్పులు ఎప్పుడైనా చేసుకోవచ్చు.ఒక్క క్లిక్ తో కుటుంబ సమగ్ర సమాచారం ఉండాలన్న ఆలోచనతో ఈ విధానం తీసుకొచ్చాం.ఒకసారి కార్డు పొందిన తర్వాత రేషన్ తో పాటు ఇతర ప్రభుత్వ సౌకర్యాలను ఎక్కడి నుంచైనా పొందడానికి వీలుంటుంది. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ఎమ్మెల్సీ మిర్జా రహ్మత్ బేగ్ , ఎమ్మెల్యే శ్రీగణేశ్ , మేయర్ గద్వాల విజయలక్ష్మి , ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

---

# మతాలకు అతీతంగా దేశ ప్రతిష్టను పెంచేది క్రీడాకారులే..

హైదరాబాద్,అక్టోబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : యువత వ్యసనాల వైపు వెళ్లొద్దు. వ్యసనాలు జీవితంలో మిమ్మల్ని ఏ తీరానికి చేర్చలేవు. తల్లిదండ్రులకు దుఃఖం తప్ప. మీ కుటుంబానికి కష్టాలు తప్ప. అదే క్రీడల్లో రాణిస్తే మీ జీవితంలో గొప్ప వ్యక్తులుగా గుర్తింపు పొందడమే కాకుండా మీ కుటుంబానికి గౌరవం తెస్తారు. అంతే కాకుండా దేశ ప్రతిష్టను ప్రపంచంలోనే ఇనుమడించే క్రీడాకారులుగా రాణిస్తారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు దిశానిర్దేశం చేశారు.తెలంగాణ వ్యాప్తంగా 12,600 గ్రామాల్లో నిర్వహిస్తోన్న చీఫ్ మినిస్టర్స్ కప్–2024 ను ఎల్బీ స్టేడియం వేదికగా ముఖ్యమంత్రి గారు లాంఛనంగా ప్రారంభించారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో క్రీడల మస్కట్, లోగో, పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమ చివర్లో క్రీడా జ్యోతిని వెలిగించి ర్యాలీని ప్రారంభించారు.క్రీడాకారులు కఠోరమైన శ్రమతో రాణించాలి. ఇటీవలి ఒలంపిక్స్‌లో పతకాలు సాధించలేకపోయాం. 2028 లో భారతదేశం తరఫున ఒలింపిక్స్‌లో పతకాలు సాధించాలని ప్రతిజ్ఞ తీసుకోండి. మిమ్మల్ని అన్ని విధాలుగా ప్రోత్సహించే బాధ్యత తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటుంది" అని క్రీడాకారుల హర్షధ్వానాల మధ్య ముఖ్యమంత్రి ప్రకటించారు. క్రీడాకారులను ప్రోత్సహించడానికి, క్రీడలను అభివృద్ధి చేయడానికి ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో తీసుకుంటున్న చర్యలను ఈ వేదికగా ముఖ్యమంత్రి వివరించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు.బాక్సింగ్‌లో దేశానికి తలమానికంగా క్రీడాకారిని నిఖత్ జరీన్ కు డీఎస్పీ ఉద్యోగం కల్పించాం. క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వం ఎలా ప్రోత్సహిందో చెప్పడానికి నిఖత్ ఒక నిదర్శనం. అండర్ 17 జాతీయ ఫుట్‌బాల్ టీమ్‌ను తెలంగాణ దత్తత తీసుకోవాలని నిర్ణయించాం. వారికి కావలసిన శిక్షణను హైదరాబాద్‌లో అందిస్తామని ఇండియా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడితో మాట్లాడా.పట్టుదల, ప్రయత్నం ఉంటే విజయం సాధిస్తారు. అందుకు దక్షిణ కొరియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఉదాహరణ. 16 ఎకరాల్లో ఉన్న ఆ ఒక్క యూనివర్సిటీ ఒలంపిక్స్‌లో ఏకంగా 32 బంగారు పతకాలను సాధించింది.క్రీడలను ప్రోత్సహించడానికి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీ లను స్థాపించాం. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలి.గురుద్వార్, మందిరం, మసీదు, ఒక చర్చ్ వంటి ప్రార్థనా మందిరాలకు ఎవరికి వారు వెళ్తారు. కానీ మతాలకు అతీతంగా అందరూ కలిసేది క్రీడామైదానం ఒక్కటే.ఎల్బీ స్టేడియం అద్భుతమైన స్టేడియంగా తీర్చిదిద్ది నగర క్రీడాకారులకు అందుబాటులోకి తెస్తాం. ఈ కార్యక్రమంలో క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి , తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి , ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ , ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ తో పాటు త్రివిధ దళాలకు చెందిన ప్రతినిధులు, క్రీడాకారులు పెద్దఎత్తున హాజరయ్యారు.

---

# సమంత విషయంలో నా మాటలు తప్పే కానీ...

## -కొండా సురేఖ

హైదరాబాద్,అక్టోబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : నాగచైతన్య, సమంత విడాకులపై మంత్రి కొండా సురేఖ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వాళ్ల విడాకుల అంశంపై తాను చేసిన వ్యాఖ్యలు తప్పే కావొచ్చని అన్నారు. కానీ నాగచైతన్య, సమత ఎందుకు విడిపోయారో ఇప్పటి వరకు ఎవరికీ తెలియదని, విడాకులకు కారణంపై ఇటు నాగార్జున కుటుంబం లేదా అటు సమంత నుంచి ఎవరూ చెప్పలేదన్నారు. పరిశ్రమ నుంచి వచ్చిన అంతర్గత సమాచారాన్ని మాత్రమే తాను చెప్పానని, ఆ మాటలు తాను కోపంలో అన్నానని వెల్లడించారు. తాను ఎప్పుడూ నిజాలే మాట్లాడుతానని, లోపల ఒకటి పెట్టుకొని బయట మరొకటి మాట్లాడే రకం కాదన్నారు. కేటీఆర్‌ను మాత్రం వదిలే ప్రసక్తి లేదన్నారు. మళ్లీ ఇదే రిపీట్ అయితే కేటీఆర్‌ను హైదరాబాద్‌లోనే కాదు... జిల్లాల్లోనూ తిరగనివ్వబోమని హెచ్చరించారు.

---

# రఘునందన్ రావు ఫిర్యాదు... కేటీఆర్, హరీశ్ రావుపై కేసు నమోదు

హైదరాబాద్,అక్టోబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావులపై సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. బీజేపీ నేత, మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. కేటీఆర్, హరీశ్ రావులతో పాటు పలు యూట్యూబ్ ఛానళ్లపై రఘునందన్ రావు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల కొండా సురేఖపై అసభ్యకర ఫొటోను పోస్ట్ చేసిన ఘటనపై బీజేపీ ఎంపీ ఫిర్యాదు చేశారు.



# కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి, కేవీపీ

హైదరాబాద్,అక్టోబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : కేటీఆర్, హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, కేవీపీ రామచంద్రరావుకు చెందిన ఫామ్ హౌస్‌లను కూల్చేయవద్దా? అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బలిసినోళ్ల డ్రైనేజీ మొత్తం ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లలో కలుస్తోందని, ఆ నీటిని ఇప్పుడు హైదరాబాద్ నగర ప్రజలు తాగాలా? అని ప్రశ్నించారు. సికింద్రాబాద్‌లోని కంటోన్మెంట్‌లో కుటుంబ డిజిటల్ కార్డుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... వారి ఫామ్ హౌస్‌లను కూల్చుతామనే పేదలను అడ్డుపెట్టుకొని ధర్నాలు చేస్తున్నారని ఆరోపించారు. మూసీని అడ్డం పెట్టుకొని ఎంతకాలం బతుకుతారు... మీ భరతం పట్టడం ఖాయమని హెచ్చరించారు. అధికారం కోల్పోయాక బీఆర్ఎస్ నేతలు విచక్షణ లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 30 వేలమందికి ఉద్యోగాలు ఇచ్చామని, డిసెంబర్‌లోపు మరో ముప్పై వేలమందికి ఇస్తామన్నారు. హైదరాబాద్‌లోని ట్రాఫిక్, వరద సమస్యను పరిష్కరించేందుకు తాము చర్యలు చేపడుతుంటే బావ, బావమరిది తమపై బురదజల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కిరాయి మనుషులతో వారు చేసే హడావుడిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని దోచుకున్న నిధులు రూ.1,500 కోట్లు వారి పార్టీ ఖాతాలో ఉన్నాయని, వాటి నుంచి రూ.500 కోట్లు మూసీ పరివాహక ప్రాంత పేద ప్రజలకు పంచి పెట్టాలని బీఆర్ఎస్‌ను డిమాండ్ చేశారు. అధికారంలోకి రాకముందు చెప్పులు కూడా లేని వారికి, ఇప్పుడు వారి పార్టీ ఖాతాలోకి మాత్రం రూ.1,500 కోట్లు వచ్చాయని విమర్శించారు. హైడ్రా విషయమై అసెంబ్లీలో చర్చ జరిగిన విషయం మరిచిపోయారా? అని ప్రశ్నించారు. ఆ రోజే సూచనలు ఎందుకు చేయలేదని నిలదీశారు. ఇప్పటికైనా ప్రత్యామ్నాయం చెప్పాలని, వినేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలోని 15 వేల మందికి ఇళ్ల కేటాయింపునకు ఆదేశాలు ఇచ్చామన్నారు. హైడ్రా విషయమై అఖిలపక్షాన్ని ఏర్పాటు చేస్తామని, వచ్చి సలహాలు ఇవ్వాలని రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ ఇప్పటికే చిన్నపాటి వర్షానికే మునిగిపోతోందని, ఈ నగరాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. కేటీఆర్, హరీశ్ రావు సచివాలయానికి వస్తే చర్చించేందుకు సిద్ధమన్నారు. ఈటల రాజేందర్ నేతృత్వంలో నిధుల కోసం ప్రధాని నరేంద్రమోదీ వద్దకు వెళదామని సూచించారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కూడా రావాలన్నారు. కేంద్రం నుంచి రూ.25 వేల కోట్లు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించాం సంక్షేమ పథకాలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇవ్వాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. రేషన్ కార్డు కోసం గత పదేళ్లు ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగారని గుర్తు చేశారు. కేసీఆర్ అధికారంలో ఉంటే రేషన్ కార్డు రాదని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని తెలిపారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే డిజిటల్ కార్డులు అవసరమన్నారు. ప్రతి పేదవాడికి కార్డును అందించాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు. రేషన్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్సుమెంట్ తదితర అవసరాలకు ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఉపయోగపడుతుందన్నారు.

---

# మతాలకు అతీతంగా దేశ ప్రతిష్టను పెంచేది క్రీడాకారులే

మొదటిపేజీ తరువాయి రేవంత్ రెడ్డి యువతకు దిశానిర్దేశం చేశారు.తెలంగాణ వ్యాప్తంగా 12,600 గ్రామాల్లో నిర్వహిస్తోన్న చీఫ్ మినిస్టర్స్ కప్–2024 ను ఎల్బీ స్టేడియం వేదికగా ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో క్రీడల మస్కట్, లోగో, పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమ చివర్లో క్రీడా జ్యోతిని వెలిగించి ర్యాలీని ప్రారంభించారు.క్రీడాకారులు కఠోరమైన శ్రమతో రాణించాలి. ఇటీవలి ఒలంపిక్స్‌లో పతకాలు సాధించలేకపోయాం. 2028 లో భారతదేశం తరఫున ఒలింపిక్స్‌లో పతకాలు సాధించాలని ప్రతిజ్ఞ తీసుకోండి. మిమ్మల్ని అన్ని విధాలుగా ప్రోత్సహించే బాధ్యత తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటుంది" అని క్రీడాకారుల హర్షధ్వానాల మధ్య ముఖ్యమంత్రి ప్రకటించారు. క్రీడాకారులను ప్రోత్సహించడానికి, క్రీడలను అభివృద్ధి చేయడానికి ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో తీసుకుంటున్న చర్యలను ఈ వేదికగా ముఖ్యమంత్రి వివరించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు.బాక్సింగ్‌లో దేశానికి తలమానికంగా క్రీడాకారిని నిఖత్ జరీన్ కు డీఎస్పీ ఉద్యోగం కల్పించాం. క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వం ఎలా ప్రోత్సహిందో చెప్పడానికి నిఖత్ ఒక నిదర్శనం. అండర్ 17 జాతీయ ఫుట్‌బాల్ టీమ్‌ను తెలంగాణ దత్తత తీసుకోవాలని నిర్ణయించాం. వారికి కావలసిన శిక్షణను హైదరాబాద్‌లో అందిస్తామని ఇండియా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడితో మాట్లాడా.పట్టుదల, ప్రయత్నం ఉంటే విజయం సాధిస్తారు. అందుకు దక్షిణ కొరియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఉదాహరణ. 16 ఎకరాల్లో ఉన్న ఆ ఒక్క యూనివర్సిటీ ఒలంపిక్స్‌లో ఏకంగా 32 బంగారు పతకాలను సాధించింది.క్రీడలను ప్రోత్సహించడానికి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీ లను స్థాపించాం. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలి.గురుద్వార్, మందిరం, మసీదు, ఒక చర్చ్ వంటి ప్రార్థనా మందిరాలకు ఎవరికి వారు వెళ్తారు. కానీ మతాలకు అతీతంగా అందరూ కలిసేది క్రీడామైదానం ఒక్కటే.ఎల్బీ స్టేడియం అద్భుతమైన స్టేడియంగా తీర్చిదిద్ది నగర క్రీడాకారులకు అందుబాటులోకి తెస్తాం. ఈ కార్యక్రమంలో క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి , తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి , ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ , ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ తో పాటు త్రివిధ దళాలకు చెందిన ప్రతినిధులు, క్రీడాకారులు పెద్దఎత్తున హాజరయ్యారు.

---

# ఇకపై గీత దాటితే వేటు తప్పదు.. లూప్ లైన్‌లోకి ముగ్గురు సీఐలు, 13 మంది ఎస్ఐలు




హైదరాబాద్,అక్టోబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణలో పోలీస్ ప్రక్షాళన షురూ అయ్యింది. అక్రమ దందాకు వత్తాసు పలుకుతున్న పోలీసు అధికారులపై వేటు పడింది. మల్టీజోన్–2 లోని తొమ్మిది జిల్లాలలో అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేయడంలో విఫలమైన ముగ్గురు సీఐలు, 13 మంది ఎస్ఐలను లో పెడుతూ మల్టీజోన్–2 ఐజీపీ వి. సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయంలో ఇప్పటికే సదరు అధికారులను బదిలీ చేయడం జరిగింది.ప్రస్తుతం వేటు పడినవాళ్ళలో సంగారెడ్డి రూరల్, తాండూర్ రూరల్, తాండూరు టౌన్ సీఐలతోపాటు వీపనగండ్ల, బిజినేపల్లి, తెలకపల్లి, వంగూరు, ఉప్పునూతల, సంగారెడ్డి రూరల్, పెద్దేముల్, యాలాల్, తుంగతుర్తి, ఆత్మకూర్ పెన్ పహాడ్, వాడపల్లి, హాలియా, ఎస్ఐలను లో పెట్టారు. వీరిలో కొందరికి ఇసుక అక్రమ రవాణాలో ప్రత్యక్షంగా, పరోక్ష సహకారం ఉండటంతో వారిపై డిపార్ట్‌మెంట్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐజీ సత్యనారాయణ పేర్కొన్నారు. త్వరలో వీరిని లూప్ లైన్‌కు ట్రాన్స్‌ఫర చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర నిఘా అధికారుల నివేదికలు, ఇతర ఎంక్వయిరీల ఆధారంగా ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని వెల్లడించారు.ప్రధానంగా ఇసుక అక్రమ రవాణా ద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుంది. అదేవిధంగా వాగుల్లో, నిషేధిత నది ప్రాంతాలలో ఎక్కడబడితే అక్కడ విచక్షణ రహితంగా ఇసుకను తవ్వకాలు జరుగుతున్నాయి.

# శ్రీ పద్మనాభ కళాశాలలో ధ్వని 'ది సౌండ్ ఆఫ్ ఎంజాయిమెంట్





సదాశివపేట,అక్టోబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట పట్టణంలోని శ్రీ పద్మనాభ డిగ్రీ కళాశాల యొక్క ధ్వని 'ద సౌండ్ ఆఫ్ ఎంజాయ్ మెంట్' అనే కార్యక్రమం 'ఎన్ 'గార్డెన్ లో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది అని కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ మాట్లాడుతూ శ్రీ పద్మనాభ డిగ్రీ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు వినయ, విధేయతలతో కూడిన విద్యార్థులుగా, ఉన్నతమైనటి శిఖరాలు చేరుకొని సమాజానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్ట లు తేవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు మరియు స్పోర్ట్స్ ,గేమ్స్ మరియు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు అన్నారు.కళాశాల డైరెక్టర్ అంబటి విశ్వనాథం మాట్లాడుతూ సమాజంలో ఉన్నటువంటి చీకటిని ,రుగ్మతలను పారద్రోలే శక్తి కేవలం విద్యకే ఉన్నది కనుక మీరందరూ కూడా సంపూర్ణ విద్యావంతులై సమాజంలో మంచి మార్పు తెచ్చే విధంగా ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అరవిందరావు, ప్రవీణ్ కుమార్, నర్సింలు, సౌజన్య, సతీష్ కుమార్, సంగమేశ్వర్ రెడ్డి , జంగం మహేష్, నర్సింలు విద్యార్థినే విద్యార్థులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో బోరు వేయించిన లింగయ్య




పుల్కల్,అక్టోబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం లోని పెద్దారెడ్డిపేట గ్రామ ప్రజలకు మాట ఇచ్చిన విధంగా ఈరోజు రెండో వార్డు నాలుగో వార్డులో మంచి నీటి బోర్లను వేయించడం జరిగిందన్నారు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడంలో నేను ముందుంటానని వారు అన్నారు.త్వరలో వస్తున్న గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నేను (స్వచ్ఛంద పదవీవిరమణ) ఉద్యోగంకు రాజీనామా చేసిన విషయం మీ అందరికి తెలును. సర్పంచ్గా ఎన్నికల బరిలో ఉండాలనుకుంటున్నాను. నేటివరకు మన గ్రామములో ప్రజాపాలన లేదు. ఉన్నత విద్య చదువుకున్న యువకులు నిండుగా ఉన్న గ్రామం మనది, ఉపాధి లేక ఏ వని లేక నిస్సయంగా కదు నిరుపేదలుగా జీవిస్తున్నారు. అవకాశం ఉన్న వారికి ఉపాధి చూయించలేని నాయకులున్న గ్రామం మనది. విద్యార్థులకు, యువకులకు క్రీడామైదానం లేదు. వైద్యం ఆమడదూరం, గ్రామములో కనీస సౌకర్యాలు అరకొరగ ఉన్నాయి. ఇంకా మంజీరా నీరు అందని ఇండ్లు, మోరీలు లేవు, కనీస వసతులు నామమాత్రంగా ఉన్నాయి. ముంపుకు గురి అయినా వారికి ఓపెన్ ప్లాట్స్ ఇవ్వటం, %బాజ% కార్పొరేషన్ ల్యాండ్లో వారికి జీవనోపాది కల్పించాలి. ముస్లిం సోదరులకు ఈద్గా, హిందువుల ఆలయాల అభివృద్ధి, క్రిస్టియన్ సోదరుల చేర్చి అభివృద్ధి చేయాలి. ఇలా అనేక సమస్యలు ఉండగా ప్రజల ఓట్లతో గెలిచినా కొందరు నాయకులు ప్రజలను కనీసం మనుషుల్లా చూడటం లేని దీనస్థితి, ప్రశ్నించలేని దనీయ వరిస్థితి ఎన్నికల్లో గెలిచినా వార్డ్ మెంబర్స్కు కనీన బాధ్యత నేటి వరకు లేదు. మర్రి చెట్టులాగా వారే అభివృద్ధి చెందినారు. చదువుకున్న వారు మౌనంగ, ప్రశ్నించలేక, నాకెందుకు రాజకీయాలు అనుకుంటే అవినీతి వరులు, అభివృద్ధి నిరోధకులు అవకాశవాదులు మనలను పాలిస్తారు.నేను ప్రభుత్వ ఉద్యోగిగా ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా గతంలో పెద్దారెడ్డిపేట చౌరస్తా ఆర్చి నిర్మాణంలో, మహనీయుడు డా? బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహ ఏర్పాటులో సాయి ఫ్యామిలీ వెల్ఫేర్ సోసిటీ ఏర్పాటు చేసి చాలా మందికి ఆర్థికంగా సహాయం అందించటంలో ముందున్నాను. ఉగాది పర్వదినానా ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత చదువులు చదివిన వారికి ఘనంగా సన్మానం చేయటం, క్రీడాకారులకు ప్రోత్సహకంగా క్రికెట్, కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించడం లాంటి అనేక కార్యక్రమాలు మీ అందరి అండదండలతో గ్రామ పౌరుడిగా నిర్వహించడం నిజాయితీగా, నిస్వార్థంగా, నా గ్రామ అభివృద్దే ధ్యేయంగా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ, మీలో ఒక్కడిగా జీవిస్తూ, మన గ్రామములో నూతన రాజకీయ ఒరవడితో ఒక లక్ష్యముతో సర్పంచ్గా మన బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి అయినా శ్రీ దామోదర్ రాజా నర్సింహా మంత్రి గారి దీవెనలతో పోటీలో ఉండాలనుకుంటున్నాను. దయచేసి గ్రామములోని పెద్దలు యువకులు ప్రతి ఒక్కరు ఒక్కసారి ఆలోచించి ఒక బిసి బిడ్డగా తమరి ఆశీర్వదం ఇచ్చి ఒకసారి అవకాశం ఇవ్వమని సవినయంగా కోరుకుంటున్నాను అని అన్నారు.

# కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం పత్రిక



గుమ్మడిదల,అక్టోబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : గుమ్మడిదల గ్రామ పరిధిలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కి ఆలయ కమిటీ నిర్వాహకులు ఆహ్వాన పత్రికను అందజేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పడమటి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..ఈనెల అక్టోబర్ 03 గురువారం నుండి 08 మంగళవారం వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో నూతన దేవాలయాన్ని నిర్మించి శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట తదితర పూజా కార్యక్రమాలకు సంస్థ ప్రజలు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి చిమ్ముల దేవేందర్ రెడ్డి, తాజా మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# దప్పూర్ మల్గి వడ్డీ గ్రామ రైతులకు అండగా ఉంటాం

- సిఎం రేవంత్ రెడ్డి నువ్వు రియల్ ఎస్టేట్ బ్రోకర్ వా రాష్ట్రానికి ముఖ్యమంత్రివా?
- మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే మాణిక్ రావు




జహీరాబాద్,అక్టోబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : జహీరాబాద్ నియోజవర్గం న్యాల్కల్ మండలంలోని డప్పూర్ ,మల్గి, వడ్డీ గ్రామ శివారులో లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఫార్మా సిటీకి వ్యతిరేకంగా రైతులు చేపట్టిన రచ్చబండ కార్యక్రమానికి మద్దతుగా హాజరైన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, స్థానిక శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు ,బి అర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్, శాసన మండలి సభ్యులు యాదవ్ రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ , మాజి నారాయణఖెడ్ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి, మాజి అందోల్ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ , ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం ,కోహిర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సిములు, ఆత్మ చైర్మన్ పెంట రెడ్డి ,రైల్వే బోర్డు మెంబర్ షేక్ ఫరీద్, చైర్మన్ లు స్రవంతి అరవింద్ రెడ్డి,మచెందర్,మాజి మున్సిపల్ చైర్మన్ తంజీమ్, జహీరాబాద్ పట్టణ మాజీ అధ్యక్షులు మోహిఉద్దిన్, మాల్గి మాజీ సర్పంచ్ మారుతి, సీనియర్ నాయకులు నామ రవికిరణ్,బండి మోహన్,అబ్దుల్లా తాజా మాజి సర్పంచ్ లు ,ఎంపీటీసీ లు ముఖ్య నాయకులు,కార్యకర్తలు భూనిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో హరీష్ రావు మాట్లాడుతూ రేవంత్ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా అయ్యింది. ఆ రాయి ఇవ్వాలా జహీరాబాద్ రైతుల నెత్తిన పడింది అన్నారు. ఫార్మా సిటీ కోసం కెసీఆర్ హైద్రాబాద్ కు దగ్గరగా, కాలుష్యం లేకుండా, జీరో వ్యర్థాలతో 15 వేల జాగ తయారు చేసిండు.పర్యావరణం, అటవీ సహా అన్ని రకాల అనుమతులు వచ్చాయి అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నువ్వు రియల్ ఎస్టేట్ బ్రోకర్ వా రాష్ట్రానికి ముఖ్యమంత్రివా?రంగారెడ్డిలో ఫార్మా సిటీ ఉన్నట్టా లేనట్టా అని హై కోర్టు అంటే ఉన్నది అని చెప్పింది.నిజానికి మూడు నాలుగు వేల ఎకరాల్లో ఏర్పాటు చేసి మిగతా రియల్ ఎస్టేట్ చేయాలనే ప్లాన్ న్యాలకల్ లో ఇక్కడి భూములు ఎంత బాగున్నాయ్. పచ్చగా పంటలు పండుతున్నాయి.మూడు పంటలతో సస్య శ్యామలంగా ఉంది అన్నారు..బంగారం వలె ఉన్న భూముల్లో ఫార్మా సిటీ ఏమిటి,15 వేల ఎకరాల్లో పెట్టు. ఇక్కడ ఎందుకు పడ్డావు అక్కడ రియల్ ఎస్టేట్ చేసి, ఇక్కడ కంపెనీలు పెడుతావా అని ప్రశ్నించారు. రైతుల ఉసురు పోసుకుంటున్నవు. మూసి ఉద్ధరణ ఇండ్లు కూల కొడుతున్నాడు.పేదల ఇల్లు కూలగొట్టుడు, భూములు కొల్ల గొట్టుడు ఇదేనా ఇందిరమ్మ పాలన ఇందిరమ్మ గరీబి హటావో అంటే, రేవంత్ రెడ్డి కిసాన్ హటావో, గరీబోకో హటావో అంటున్నారు. ఇక్కడి ప్రజలు రెండు నెలల నుండి అన్నం తినడం లేదు కంటికి కునుకు లేదు వరంగల్ డిక్లరేషన్ లో ప్రభుత్వ భూములకు పట్టాలు ఇస్తా అన్నావు,ఇప్పుడు గుంజు కుంటా అన్నావు రాహుల్ గాంధీ యాడున్నావ్. నువ్వే స్పందించు. పట్టాలు ఇచ్చుడు దేవుడు ఎరుగు ఉన్న భూములు గుంజుతున్నరు రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పు, మా పేదోల్ల భూముల తెరువుకు రావొద్దు ఓట్లు అయ్యాక డిల్లో కూర్చున్నాడు.రేవంత్ రెడ్డి రైతు బంధు ఎందుకు ఇవ్వడం లేదు. కేసీఆర్ ఇచ్చే రైతు బంధు కూడా దిక్కు లేదు రుణమాఫీ కాలేదు. బతుకమ్మ చీరలు రాలేదు. తులం బంగారం వచ్చాయా.. వృద్ధులకు వికలాంగులకు పెంచుతామన్నా ఫిన్షన్ డబ్బులు ఎక్కడ భూములు, దేవుళ్ళను గుంజుకుంటాడట దేవుళ్ళ మీద ఒట్టు పెట్టీ ఆగష్టు నాటికి రుణమాఫీ చేస్తా అన్నాడు ప్రజలను, దేవుళ్ళను మోసం చేసాడు వంద రోజులు కాదు మూడు వందల రోజులు నిండాయి ఇక్కడి రెండు వేల ఎకరాలు గుంజుకుంటే బి ఆర్ ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు జేసిబి, పోక్లెయిన్ వస్తె మీ ఎమ్మెల్యే, నేను అడ్డం పడతాము.మా మీద ఎక్కినంకనే మీ వద్దకు అవి రావాలి.గ్రీన్ ట్రిబ్యునల్ మరియు హై కోర్టులో కేసు వేస్తాం మీకోసం ఇక్కడి భూమిని పోనివ్వం.ఒక్క మాట మీద ఉండండి. ఎవడు వస్తాడో చూస్తా, ఎట్లా వస్తారో చూస్తాఅన్నారు. కోహీర్ జామకాయలు , దపూరు పుదీనా కు ఫేమస్ రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పాలి అక్కడే పెడుతా అని హై కోర్టుకు చెప్పినవ్. మళ్ళా ఇక్కడ ఎందుకు పెడుతున్నవ్ ఫార్మా సిటీలో ఫార్మా సిటీ పెట్టాలి లేదంటే అక్కడ కూడా భూములు వాపస్ ఇవ్వు ఇక్కడ భూముల్లో ఫార్మా చిచ్చు పెట్టకు ఇందిరమ్మ రాజ్యం అంటే పెదల భూములు గుంజుతవా మూసి శుద్ధి అంటున్నావ్. మంజీరను కరాబు చేస్తావా?ఇక్కడి నాలుగు వాగులు, పెద్ద వాగు, చెరువులు, మంజీర కలుషితం అవుతాయి.మెదక్, హైద్రాబాద్ ప్రజలకు కలుషిత నీరు అందిస్తారా?పాల లాంటి మంజీరా నీళ్ళల్లో విషపు చుక్కలు కలుపుతవా చీకట్లో సంతకాలు పెట్టిస్తారు. జాగ్రత్తగా ఉండండి. మోస పోకండి.ఎవరు ఏడవకండి మీకోసం మేము కొట్లాడుతం మీరు ఐక్యంగా ఉండండి, మీకు అండగా ఉంటాం.రాళ్లు, రప్పలు ఉన్న భూములో ఫ్యాక్టరీలు పెట్టండి. ఇక్కడ కాదు. నేను,ఎమ్మెల్యే మాణిక్ రావు ఇక్కడే ఉంటాం ఇక్కడే పడుకుంటాం జెసిబిలకు అడ్డంగా ఉంటాం.డూప్లికేట్ ఇందిరమ్మ రాజ్యం ఇది. సిఎం కావాలని అన్ని పార్టీలు మారి కాంగ్రెస్ లోకి దూకిండు.ధైర్యం కోల్పోవద్దు మొత్తం బి ఆర్ ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుంది. అసెంబ్లీలో మీకోసం కొట్లడుతం. ఎవరన్నా వస్తె, ఒక్క ఫోన్ చేయండి రెండు గంటల్లో వస్తాం తాత తండ్రికి ఇచ్చిన భూమి మీరు మీ పిల్లలకు ఇవ్వాలి. రేవంత్ రెడ్డి గద్దలా తన్నుకు పోతా అంటే చూస్తూ ఊరుకోం బసవేశ్వర సంగమేశ్వర ప్రాజెక్టులను కెసిఅర్ ప్రారంభించారు.గోదావరి నీళ్ళు మీకు ఇవ్వాలి అనుకున్నారు. కాంగ్రెస్ వచ్చాక పనులు ఆగిపోయాయి అన్నారు..ఈ కార్యక్రమంలో న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ , న్యాల్కల్ జెడ్పీటీసీ స్వప్న భాస్కర్ ,డప్పూర్, మల్గి,వడ్డీ సర్పంచ్ లు రవి ,మారుతి , న్యాల్కల్ మండల సీనియర్ నాయకులు వీరా రెడ్డి,నర్సింహ రెడ్డి , సంగ్రాం పటేల్ ,ప్రవీణ్ పాటిల్, రాజేందర్ రెడ్డి,నిరంజన్ రెడ్డి,శివరాజ్,రాజు ,వసీం, రవి ,శివ స్వామి,వెంకట్ ,ఇసాం పటేల్,శ్రీపతి ,ఉమేష్ పటేల్ ,సిద్ధ రెడ్డి ,అశోక్,నాయకులు , కార్యకర్తలు మహిళలు,రైతులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# జై భవాని యూత్ ఆధ్వర్యంలో భవాని మాతా శరణవరాత్రుల ఉత్సవాలు




సదాశివపేట,అక్టోబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట పట్టణంలో జై భవాని శరణవరాత్రులలో భాగంగా స్థానిక గాంధీ చౌక్ వద్ద జై భవాని యూత్ వారి ఆధ్వర్యం లో జరుపబడు అమ్మవారి ఉత్సవాలలో మొదటి రోజు అమ్మవారు బాలత్రిపుర సుందరిగా పూజ లందుకున్నారు. ఇటి పూజ కార్యక్రమాని స్థానిక చైర్ పర్సన్ అపర్ణ శివరాజపాటిల్ మరియు మాశెట్టి ప్రకాశం దంపతులు మొదటి పూజ కార్యక్రమాని నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధి గా స్థానిక యువ నాయకులు చింత సాయి పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరిచడం జరిగింది. ఈ కార్యక్రంలో జై భవాని యూత్ గౌరవ అధ్యక్షులు ఆకుల శివకుమార్, అధ్యక్షులు కోవూరి శంకర్ గౌడ్, కార్య దర్శి కల్లెం,సంగమేశ్వర్ రెడ్డి మరియు కార్యకర్తలు ప్రవీణ్(జిరాక్స్ ),ప్రవీణ్ కనక, అనిల్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఆకుల వీరేందర్,నాగు, రాచన్న స్వామి, కిరణ కుమార్, లడ్డు, కిట్టు చింటూ స్వామి తదితరలు పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రికెట్ టోర్నిలో విజయం సాధించిన శంశోద్దీన్ పూర్



రాయికోడ్,అక్టోబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలో మండల్ లెవల్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా గురువారం నాడు జరిగిన శంశోద్దీన్ పూర్, మందాపూర్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో శంశోద్దీన్ పూర్ విజయం సాధించింది, ముందుగా బ్యాటింగ్ చేసిన మందాపూర్ 8ఓవర్లలో 44పరుగులు చేసింది, అనంతరం శంశోద్దీన్ పూర్ 6ఓవర్లలోనే మ్యాచ్ ను ముగించింది. ఈ మ్యాచ్ లో అటు బౌలింగ్ లో బ్యాటింగ్ లో సత్తా చాటిన ప్రకాష్ ను ప్లేయర్ అఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు.

---

# గ్రామ గ్రామాన మహిళలు బతుకమ్మ సంబరాల నిర్వహణ



గుమ్మడిదల,అక్టోబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : గుమ్మడిదల మండల పరిధిలోని దోమడుగు గ్రామంలో ఉన్నటువంటి డాన్ బాస్కో హై స్కూల్ చిన్నారులు విద్యార్థులు ఉపాధ్యాయురాలు గురువారం జిన్నారం మండల పరిధిలోని జంగంపేట గ్రామం నుండి పాఠశాలలకు వెళ్లే విద్యార్థులతో కలిసి బతుకమ్మ పండుగ విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థులతో బతుకమ్మలను తయారు చేయించి బతుకమ్మ పండుగ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు గ్రామంలోని విద్యార్థులతో పాటు టీచర్లు గ్రామ మహిళలు బతుకమ్మ సంబరాలలో భాగంగా కోలాటాలు తదితర పాటలపై మహిళలంతా ఆటలాడుకున్నారు డాన్ బాస్కో హై స్కూల్ ప్రిన్సిపల్ క్రిస్టియన పాఠశాల జూనియర్ అసిస్టెంట్ బిక్షపతి టీచర్స్ పార్వతి, సుబోధ్,పుణ్యస్వి, సుకన్య, పద్మ, శ్రావ్య, సుధారాణి, మల్లేశ్వరి, రత్నమంజరి, మహిళా ఉపాధ్యాయురాలు చిన్నారులు విద్యార్థులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

---

# డిజిటల్ కార్డుల సర్వేలో సమగ్రతకు ప్రాధాన్యం - కలెక్టర్ క్రాంతి వల్లూరు





సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని తోపుకొండ గ్రామంలో కుటుంబ సభ్యుల వివరాల సేకరణ, డిజిటల్ కార్డుల జారీ కోసం చేపట్టిన సర్వేను గురువారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. సర్వే ప్రక్రియను సమగ్రంగా, పొరపాట్లు లేకుండా పూర్తిచేయాలని ఆమె అధికారులకు కఠిన సూచనలు చేశారు. కలెక్టర్ క్రాంతి వల్లూరు సర్వే నిర్వహణ పద్ధతులను పరిశీలించేందుకు అధికారులతో కలసి గ్రామాన్ని సందర్శించారు. అధికారులు కుటుంబ డేటాబేస్ ఆధారంగా సర్వే చేస్తుండగా, ఈ సందర్భంగా ఆమె పలు సూచనలు చేశారు. సర్వేలో ప్రతి కుటుంబానికి సంబంధించిన సమాచారాన్ని ఖచ్చితంగా నమోదు చేయాలని, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా సవ్యంగా సేకరణ జరగాలని సూచించారు. సర్వే లో కీలక సూచనలు కలెక్టర్ అధికారులను ఉద్దేశించి, సర్వే సమయంలో ముఖ్యమైన వివరాలు సరిగ్గా పొందుపరచాలని స్పష్టం చేశారు. ఇంటి నెంబరు, చిరునామా, కుటుంబ యజమాని పేరు, కుటుంబ సభ్యులకు యజమానితో ఉన్న సంబంధం వంటి వివరాలను పూర్తిగా నమోదు చేయాలని, ఏ చిన్న లోపం కూడా ఉంటే తదనంతరంలో ఇబ్బందులు తలెత్తుతాయని హెచ్చరించారు. అలాగే, ఎవరూ సర్వేలో భాగం కాకుండా మిగిలిపోకుండా ప్రతి ఇంటిని సందర్శించాలన్నారు. డిజిటల్ కార్డుల సర్వే పైలెట్ ప్రక్రియ నిర్ణీత సమయంలోపు పూర్తవ్వాలని, లక్ష్యంగా పెట్టుకున్న సమయానికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సర్వేలో నూటికి నూరు శాతం సమగ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఒక్క ఇంటి వివరాలు కూడా మిగిలిపోకుండా అన్ని కుటుంబాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించాలి. సర్వే ప్రక్రియలో ఒక చిన్న లోపం కూడా ఊహించని ఇబ్బందులు తీసుకురావచ్చు, అందువల్ల అన్ని అధికార యంత్రాంగం ఈ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి అని అన్నారు. సర్వే నాణ్యతకు సంబంధించిన అంశాలను పర్యవేక్షించడంలో జిల్లా యంత్రాంగం కీలక పాత్ర పోషించాలన్నారు. సర్వే ప్రక్రియ ను పర్యవేక్షించేందుకు తహసీల్దార్, ఆర్డీఓ మరియు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ప్రజలలో అవగాహన పెంపు, డిజిటల్ కార్డుల సర్వే గురించి గ్రామస్తులకు పూర్తి అవగాహన కల్పించడం, ప్రజలు తమ వివరాలు సక్రమంగా అందజేసేందుకు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రక్రియ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇతర సేవలు మరింత సమర్థవంతంగా అందించే అవకాశం ఉందని ఆమె తెలిపారు. సర్వే పూర్తయిన తర్వాత డేటా సమగ్రతను నిర్ధారించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీ ఓ మహేందర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ, అంగన్వాడి టీచర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

---

# శ్రీ మంగళ గౌరి దేవి గా అమ్మవారు





ఝరాసంగం,అక్టోబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : శరణవరాత్రులలో భాగంగా ఝరా సంగం లోని దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయం లో కేతకీ ఆలయ ఈవో మరియు అర్చకులు సిబ్బంది వారి ఆధ్వర్యం లో జరుపబడు అమ్మవారి ఉత్సవాలలో మొదటి రోజు అమ్మవారు మంగళ గౌరి దేవి గా పూజ లందుకున్నారు.పూజ కార్యక్రమం స్థానిక ఈ ఓ శశిధర్, అర్చకులు సిబ్బంది తో మొదటి పూజ కార్యక్రమాని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

---

# డిజిటల్ కార్డుల సర్వేలో సమగ్రతకు ప్రాధాన్యం



మెదక్,అక్టోబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : రేషన్, ఆరోగ్య కార్డుల స్థానంలో సంక్షేమ పథకాలు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇవ్వనుంది. ఇందులో భాగంగా ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయనున్నారు. ఈ మేరకు పైలట్ ప్రాజెక్టు కింద జిల్లాలో రెండు గ్రామాలు, రెండు మున్సిపల్ వార్డులను ఎంపిక చేశారు. జిల్లాలో 21 మండలాలు, నాలుగు పురపాలికలున్నాయి. వీటిలో 2.14 లక్షల కుటుంబాలున్నాయి. ప్రస్తుతం రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ పథకానికి కార్డులు ఉన్నాయి. రేషన్ కార్డు లేని వారు ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అన్నింటికి ఒకే కార్డు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు డిజిటల్ ఫ్యామిలీ కార్డు ఇవ్వనున్నారు. డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే జిల్లాలో గురువారం ప్రారంభమై ఈనెల7వ తేదీ వరకు సాగనుంది. జిల్లాలో చిన్నశంకరంపేట మండలం కామారం , నర్సాపూర్ మండలం గొల్లపల్లి మెదక్ పట్టణంలో 20 వ వార్డు, నర్సాపూర్‌లో 8వ వార్డులో సర్వే నిర్వహించనున్నారు. ఒక్కో బృందంలో నలుగురు అధికారులు చొప్పున 11 బృందాలను ఏర్పాటు చేశారు. సర్వే సందర్భంగా ఆయా కుటుంబాల్లో పుట్టిన, మరణించిన వారి వివరాలు తీసుకొని నమోదు చేయనున్నారు. ఇందుకు సంబంధించి రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా పక్కా ప్రణాళికతో సర్వే చేపట్టనున్నామని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు చెప్పారు. 11 బృందాలను ఏర్పాటు చేశామని, ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు.

---

# అధికార ప్రతిపక్షాలు దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

- ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడానికే అధికార ప్రతిపక్షాలు దాగుడుమూతల రాజకీయాలు చేస్తున్నాయి
- మెట్టు శ్రీధర్ వ్యవస్థాపక అధ్యక్షులు నవభారత్ నిర్మాన్ యువసేన



పఠాన్ చెరువు,అక్టోబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : అధికార ప్రతిపక్షాలు దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడానికే అధికార ప్రతిపక్షాలు దాగుడుమూతల రాజకీయాలు చేస్తున్నాయని నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు మెట్టుశ్రీధర్ విమర్శించారు వ్యక్తిగత ఆరోపణలు వ్యక్తిగత దూషణలతో రాష్ట్రం పరువును తీస్తున్నారని ప్రజలు సీజనల్ వ్యాధులతో భాధపడుతూ ఆస్పత్రులపాలవుతుంటే ప్రభుత్వ ప్రతిపక్షాలు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నాయి సామాన్యుడు ప్రవేటు ఆస్పత్రికి వెళ్తే టెస్టులు మెడిసిన్ల కోసం వేలాదిరుపాయల బిల్లులు వసూలు చేస్తున్నారని మెట్టుశ్రీధర్ అన్నారు విద్య వైద్యం సామాన్యప్రజానికానికి పెనుభారంగా మారిందని వాటిని నియంత్రించే వ్యవస్థలు లేకపోవడంతో ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని విద్యావైద్యాన్ని వ్యాపారదోరనితో కాకుండా మానవతా దృక్పతంతో చూసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మెట్టుశ్రీధర్ కోరారు ఇప్పటికైనా ప్రభుత్వ ప్రతిపక్షాలు ప్రజాసమస్యలపై దృష్టి సారిస్తే బావుంటుందని మెట్టుశ్రీధర్ అభిప్రాయపడటం జరిగింది.

---

# కొండ సురేఖ పై అనుచిత వాక్యాలు చేసినందుకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై గుడ్ల దాడి




సిద్ధిపేట జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : కొండా సురేఖ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన టిఆర్ఎస్ నాయకులు పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేసినప్పటికీ,వారిపై చర్యలు తీసుకోకపోవడం పట్ల నేడు సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి రానున్న విషయం తెలుసుకున్న దుబ్బాక కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున చత్రపతి శివాజీ విగ్రహం వద్ద ఎమ్మెల్యే వాహనాన్ని అడ్డుకొని ఎమ్మెల్యే వాహనంపై గుడ్లతో దాడి చేశారు. పోలీసులు ఇరువర్గాలను వారించిన ఒకరిపై ఒకరు దాడి చేసుకునే ప్రయత్నం కొనసాగించారు. వారిని సముదాయించేందుకు పోలీసులు నానా తంటలు పడి సద్దుమానేలా చేశారు.దీంతో బి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకుల మధ్య మాటల యుద్ధంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. దీంతో ఒక్కసారిగా దుబ్బాకలో ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. ఏది ఏమైనా దుబ్బాకలో కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకుల మధ్య పచ్చగడ్డి వేస్తే బగ్గు మనేలా కొనసాగుతుంది.

---

# బతుకమ్మ చీరలు మరచిన ప్రభుత్వం - ఆవేదన వ్యక్తం చేస్తున్న తెలంగాణ ఆడబిడ్డలు



ఝరాసంగం,అక్టోబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలోని ఆడబిడ్డల కోసం ప్రతి ఏడాది కోటి బతుకమ్మ చీరలు పంపిణి పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం మరచిపోయిందని పండుగ సమీపిస్తున్న ఇప్పుటి వరకు చీరల పంపిణి ఊసేలేదు. కనీసం కానుకలు ఇచ్చే అంశం కూడా తెరపైకి రాలేదు అని బి అర్ ఎస్ పార్టీ యువ నాయకులు షేక్ సోహేల్ తెలిపారు. దీంతో ఆడబిడ్డలు మనోవేదన చెందుతున్నారు.అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారలోకి వచ్చిన తెలుగు సంవత్సరంలోనే బతుకమ్మ చీరలకు మంగళం పాడడం పై సర్వత్ర విమర్శలు వెల్లువేత్తుతున్నాయి. గత సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన బతుకమ్మ చీరల పంపిణి రాష్ట్రములో పండుగల సాగేది అన్నారు.ఉచిత చీరలతో బతుకమ్మ పండుగను సంబురంగా జరుపుకునేవారు. ఆర్డర్లు లేక నేతన్నల ఇక్కట్లు పడుతున్నారు. బతుకమ్మ చీరల పంపిణిని నిలిపివేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో, నేత కార్మికుల జీవితలపై తీవ్ర ప్రభావం పడింది. ఈ ఏడాది చీరల తయారీ కోసం ఆర్డర్లు లేకపోవడంతో, రాష్టంలోని నేతన్నల జీవితాలు చిద్రమవుతున్నాయి. నేత కార్మికులు మళ్ళీ ఆర్థిక సంక్షోభంలోకి కురుకుపోతున్నారు. గత సీఎం కెసిఆర్ హయాంలో తీసుకున్న నిర్ణయలతో చేనేత కార్మికులు అన్ని విధాలా అభివృద్ధి చెందారు అన్నారు.

# వికటిస్తున్న వైద్యం ఆర్ఎంపీలను అదుపు చేసేది ఎవరు

- డాక్టర్ అనే పదం ఆర్ఎంపీలు. పేరుకు ముందు పెట్టుకోకూడదు
- నిపుణుల పర్యవేక్షణలో వాడవలసినటువంటి స్టేరాయిడ్స్ వాడుతున్నారు ఆర్ఎంపీలు
- ఎక్కువ యాంటీ బయోటిక్స్ వాడటం వల్ల కిడ్నీలపై ప్రభావం పడుతుంది



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : నిత్యం మనం చూస్తూనే ఉన్నాం ఏదో ఒక పేపర్లో ఆర్ ఎం పి ల వైద్యం వికటించి చనిపోయిన పిల్లలు పెద్దలు అని ఏదో ఒక పేపర్లో పడుతూనే ఉంది. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కానీ బాధ్యత గల ప్రజాప్రతినిధులు గాని దీనిపై చర్య తీసుకోకపోవడం చాలా బాధాకరం. ఆర్ఎంపీలు పీఎంపీ లుగా చలామణి అవుతున్నారు డాక్టర్స్ గా పేరు పెట్టుకుని సమాజంలో తిరుగుతున్నారు వీరికి అనుమతి పత్రం ఉన్నదా లేదా మెడికల్ కౌన్సిల్ వీళ్ళకి వైద్యం చేయడానికి అనుమతి ఇచ్చిందా లేదా అనేది ఏమీ లేకుండా ఇష్టమైన రీతిలో కొద్దిరోజులు హాస్పిటల్ లో పనిచేసే లేకుంటే వాళ్ళ బంధు వర్గాల దగ్గర నేర్చుకుని ప్రజలపై డాక్టర్లమని చెప్పుకుంటూ వైద్యం చేస్తున్నారు, వ్యవస్థలో ఎన్నో మార్పులు వస్తున్నాయి సమాజం అభివృద్ధి చెందుతుంది అయినా కానీ కొంతమందిలో. ప్రజలను ప్రభుత్వాలను మోసం చేసే విధానంలో, రోజుకు విధంగా కొత్త పందా నేర్చుకుని. వైద్యం చేస్తున్నటువంటి పరిస్థితి. కొండనాలుకు మందేస్తే ఉన్న నాలుక పోయింది. అన్నట్టుగా ఉంది ఆర్ఎంపీలు వైద్యం. అసలు ఈ రోజు రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితి వాస్తవాలను పరిశీలిస్తే. కొంతమందికి అనుమతి ఉన్నా కానీ కొంతమందికి బయట నేర్చుకుని వచ్చి రానీ వైద్యం చేస్తున్నటువంటి పరిస్థితి వీళ్లను అదుపు చేసే వారు ఎవరూ లేకపోవడం వలన కొన్నిచోట్ల చనిపోవడం కూడా జరుగుతుంది. అసలు వైద్యం ఎలా చేయాలి ఏంటి అనేది కొంతమంది ఆర్ఎంపీలకు తెలియదు. కానీ వైద్యం చేస్తూ ఉంటారు. స్టేరాయిడ్స్, యాంటీబయాటిక్స్, షెడ్యూల్ డ్రగ్స్, హెచ్ వన్ డ్రగ్స్, వీటిని ఎలా ఉపయోగించాలి ఎవరికి ఇవ్వాలి అనేది అవగాహన ఉండదు. కొన్నిచోటల నొప్పులకు వేయాల్సినటువంటి ఇంజక్షన్లు అధిక మోతాదులో మత్తు ఇవ్వడం వలన చనిపోవడం జరుగుతుంది. ఈమధ్య మోకాలు నొప్పులు ఉన్నాయని ఎళితే మోకాలు సందులో ఇంజక్షన్ చేస్తున్నారు. అసలే రెక్క ఆడితే కానీ డొక్కాడని మట్టి మనసులు. కూలీ నాలి చేసుకునే కష్టజీవులు. కాలి నొప్పి చెయ్యి నొప్పి వచ్చిన ఇంటి దగ్గరే ఉంటే పూట గడవదు, ఆర్ఎంపీలు దగ్గర తగ్గకపోతే పెద్ద ఆసుపత్రికి పోతే, ప్రైవేట్ హాస్పిటల్ పోతే డబ్బులు పెట్టలేని పరిస్థితి. అందుకే ఆర్ఎంపీలు దగ్గరే ఉంటున్నారు నొప్పులు తగ్గడానికి. స్టేరాయిడ్స్. ఇస్తున్నారు సైడ్ ఎఫెక్ట్స్ వస్తున్నాయి. ఆర్ఎంపీలు ప్రాథమి చికిత్స మాత్రమే చేయాలి. ఆసుపత్రులు బెంచీలు. పడక గదులు ఏర్పాటు చేయకూడదు . ఆర్.ఎం.పి అంటే రిజిస్టర్( మెడికల్ ప్రాక్టీషనర్) పి.ఎం.పి లు అంటే(ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీస్నర్, వీరికి ప్రధమ చికిత్స చేసే అధికారం మాత్రమే ఉన్నది. ప్రభుత్వ అనుమతి పొందిన ఆర్ఎంపీలు మాత్రమే ప్రజలకు వైద్యం చేయాలి ప్రజల ప్రాణాలపై చులకన భావన ఉండకూడదు. కొంతమంది ఆర్ఎంపీలు నిజాయితీగా పనిచేస్తున్న కానీ కొంతమంది వచ్చి దాని వైద్యంతో అనుమతి లేనటువంటి వారు గ్రామాల్లో తిరుగుతూ వైద్యం చేస్తున్నారు వారి మూలంగా ప్రజలకు ఇబ్బంది అవుతుంది. దీనిపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టి ఆర్ఎంపీలను అదుపు చేయాలని బాధితులు కోరుతున్నారు. అంతేకాకుండా ఆర్ఎంపీలు చేస్తున్నటువంటి వైద్యంలో కొంతమందికి బాగా ఇంజక్షన్ ఇచ్చిన దగ్గర దద్దుకట్టి తర్వాత విపరీతమైన నొప్పులు వస్తున్నాయి, అవి రెండు మూడు నెలలు వరకు కూడా దగ్గక పోవడం విశేషం, కొంతమంది ఆర్ఎంపి సొంతంగా మెడికల్ షాపులో ఇంటిదగ్గర పెడుతున్నారు ప్రభుత్వ కార్యక్రమాలకు విరుద్ధంగా చేస్తున్నాడు వంటి ఆర్ఎంపీలను కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

---

# పి డి ఎస్ యు అర్థ శతాబ్దత్సవ సభను జయప్రదం చేయండి




సంగారెడ్డి బ్యూరో ,అక్టోబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : గురువారం రోజున స్థానిక పి డి ఎస్ యు డివిజన్ కార్యాలయంలో 50 సంవత్సరాల ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి ఉద్యమ కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా అక్టోబర్ 24 ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరుగు సభ ను జయప్రదం చేయాలని రూపొందించిన గోడ పత్రికను విడుదల చేయడం జరిగింది అనంతరం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి మాట్లాడుతూ శాస్త్రీయ విద్యా, కామన్ విద్యా విధానం, సమసమాజం, నూతన ప్రజాస్వామిక విప్లవం లాంటి ఉన్నతమైన ఆశయాలతో ఏర్పడిన సంస్థ పి డి ఎస్ యు 50 ఏళ్ల విప్లవ ప్రస్థానంలో విద్యార్థుల పక్షాన పి డి ఎస్ యు బాధ్యతగా కొట్లాడుతూనే విద్యా ప్రవేటీకరణ, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడింది. సాంప్రదాయ, సంస్కరణవాద విద్యార్థి సంఘాలను తుత్తినీయలు చేస్తూ విద్యార్థులందరికీ విప్లవ చైతన్యాన్ని అందించింది, వారందరినీ ఉద్యమాల బాట పట్టించింది. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఇచ్చిన స్ఫూర్తితో విద్యార్థులు తమ హక్కుల సాధన కోసం సమస్యల పరిష్కారం కోసం నిత్యం సమరశీల పోరాటాలు నిర్వహిస్తూనే సమసమాజం కోసం సాగే పోరాటంలో భాగస్వామ్యం అవుతున్నారు. 50 పి డి ఎస్ యు ఏళ్ల బిగిపిడికి జెండాకు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు ఉస్మానియా యూనివర్సిటీలో మతోన్మాద విషకత్తులకు కామ్రేడ్ జార్జిరెడ్డి బలయ్యాడు అదే దారిలో జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ శ్రీ పద శ్రీహరి రంగవల్లి ఎందరో ఈ జెండాకు అమరులయ్యారు అంతేకాకుండా వీర వియత్నాం విప్లవోద్యమం, ప్యారిస్లో డిగాల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థుల పోరాటం, బొలివియా అడవుల్లో చేగువేరా సాహస గాథలు, "దున్నేవారికే భూమి" నినాదంతో మనదేశంలో జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరిలోయ పోరాటాలతో ప్రభావితమైన విద్యార్థులను ఎందరును ఉద్యమ బాటను నడిపించిన సంఘంగా ముందుకెళ్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు డివిజన్ నాయకులు , భాస్కర్ ఏలియా ఆకాష్ బాలు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి పథకం నిరుపేదలకు వరం లాంటిది



నారాయణఖేడ్,అక్టోబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : నిరుపేదలకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాలు ఎంతో లబ్ధి చేకూరుతున్నాయని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్ల సంజీవరెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు శాసనసభ్యులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, ఎవరైనా అధికారులు కానీ నాయకులు కానీ లంచాలు అడిగినట్టు నా దృష్టికి వస్తే వారిని ఉపేక్షించు లేదు అని హెచ్చరించారు, మీకు ఏమైనా సమస్య ఉంటే నేరుగా నాకు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సిద్ధారెడ్డి, కాంగ్రెస్ నాయకులు అశోక్ రెడ్డి, రాధా కిషన్ సెట్, సంతోష్ సెట్, ఆకాశ్ పాటిల్,శ్రీకాంత్ రెడ్డి,రఘుపతి రెడ్డి, అశోక్ పాటిల్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# వికలాంగుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది

- ఎన్ పి ఆర్ డి రాష్ట్ర మహాసభల లోగో ఆవిష్కరించిన టి వీ సి సి చైర్మన్ యం వీరయ్య
- మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్న మహిళా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి సీతక్క






సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : వికలాంగుల సంక్షేమం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, టి వీ సి సి చైర్మన్, ఎన్ పి ఆర్ డి రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం చైర్మన్ యం వీరయ్య తెలిపారు. నిన్న హయత్నగర్ లోని చైర్మన్ క్యాంపు కార్యాలయం లో ఎన్ పి ఆర్ డి తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల లోగో ను ఎన్ పి ఆర్ డి రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్, కార్యదర్శి యం అడివయ్య, రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జె రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు పి శశికల, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు చంద్రమోహన్ లతో కలిసి అయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యం వీరయ్య వర్మ మాట్లాడుతూ వికలాంగుల సమస్యలపై ఎన్ పి ఆర్ డి అనేక పోరాటాలు చేసిందని అన్నారు. వికలాంగుల హక్కులను కాపాడి, వారిని చైతన్యం చేయడానికి నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వికలాంగుల వ్యతిరేక విధానలపై దేశ వ్యాప్త ఉద్యమలు చేస్తుందని అన్నారు. వికలాంగుల చట్టాలను మార్చాలని బీజేపీ ప్రభుత్వం చేసిన కుట్రలను తిప్పికొట్టి వికలాంగుల హక్కులను కాపాడిందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన ప్రతి హామిని అమలు చేస్తుందని తెలిపారు. పెన్షన్ పెంపు, ఉచిత బస్ ప్రయాణం బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, చట్టాల అమలు వంటి హామీలను అమలు చేయడమే ప్రభుత్వం ముందున్న ప్రధాన కర్తవ్యమని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్ అమలుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.గత 10 ఏండ్ల కాలంలో వికలాంగులకు జరిగిన అన్యాయన్ని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరగనివ్వమని అన్నారు.మహాసభలను ప్రారంభించేందుకు ముఖ్య అతిథిగా మహిళా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి సీతక్క ముఖ్య అతిథిగా హాజరు అవుతున్నారని తెలిపారు. మహాసభలలో తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ, అభివృద్ధి కోసం తీసుకునే చర్యలను చర్చించాలని అన్నారు. ఎన్ పి ఆర్ డి రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్, కార్యదర్శి యం అడివయ్య మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ నగరంలో మొదటి సారిగా అక్టోబర్ 25-27తేదీల్లో ఎన్ పి ఆర్ డి రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని అన్నారు. మహాసభలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వికలాంగుల వ్యతిరేక విధానాలపై చర్చిస్తామని అన్నారు.మహాసభల సందర్భంగా వికలాంగుల సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు.అక్టోబర్ 25 నాడు మహాసభలను ప్రారంభం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర మహిళా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి సీతక్క, టి వీ సి సి చైర్మన్ యం వీరయ్య వర్మ, ఎన్ పి ఆర్ డి జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నంబూరాజన్, హెలెన్ కెల్లర్ విద్యా సంస్థల చైర్మన్ పి ఉమర్ ఖాన్, సెయింట్ మేరీ విద్యా సంస్థల చైర్మన్ కే వీ కె రావు, టి ఏ ఎస్ ఎల్ పి ఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ నాగేందర్,డాక్టర్ ఇమద్ ఖాన్ రూమన్ లతో పాటు అధికారులు,ఎన్ జి ఓ ప్రతినిధులు, వికలాంగుల సంఘాల ప్రతినిధులు హాజరు అవుతున్నారని తెలిపారు.మహాసభలలో వికలాంగులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

---

# ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత ఏర్పాట్లు

- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి
- ఈ నెల 9న ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందజేత
- గడువు లోపు ధ్రువపత్రాల పరిశీలనను పూర్తి చేయాలని ఆదేశం





సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : ఖరీఫ్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశించారు.ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ జితేందర్, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ తదితరులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. ధాన్యం సేకరణ, ఉపాధ్యాయుల నియామక ప్రక్రియలపై కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ధాన్యం సేకరణను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తూ, ఏ చిన్న పొరపాటుకు సైతం ఆస్కారం ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీ.ఎం సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 60.73 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ధాన్యం సాగు చేసినందున పెద్ద ఎత్తున దిగుబడులు చేతికందే అవకాశాలు ఉన్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సుమారు 7 వేల వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. అవసరమైన పక్షంలో మరిన్ని కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈసారి దొడ్డు రకం, సన్న రకం ధాన్యాలకు వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ. 2320, సాధారణ రకానికి రూ. 2300 చొప్పున కనీస మద్దతు ధర చెల్లించడంతో పాటు, సన్న రకానికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 500 చొప్పున బోనస్ అందించనుంది తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సన్న ధాన్యంలో దొడ్డు రకం వడ్లు కలువకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, వేర్వేరు కేంద్రాల ద్వారా వీటిని కొనుగోలు చేయాలని సూచించారు. అదనంగా బోనస్ అందిస్తున్నందున ఇతర రాష్ట్రాల నుండి కూడా సన్న ధాన్యం ఇక్కడికి తరలించి విక్రయించేందుకు పలువురు ప్రయత్నించే అవకాశాలు ఉన్నందున, పొరుగు ధాన్యం రాకుండా సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ విషయంలో పోలీసు శాఖ జిల్లా యంత్రాంగంతో సమన్వయము ఏర్పర్చుకుని సమర్ధవంతంగా పని చేయాలని పోలీస్ కమిషనర్లు, ఎస్పీలకు సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి కోడ్ నెంబర్ కేటాయిస్తూ, ఏ రకం ధాన్యం మిల్లులకు పంపిస్తున్నారన్న వివరాలను ధాన్యం బస్తాలపై రాయాలని అన్నారు. దీనివల్ల రైసుమిల్లులకు కేటాయించిన ధాన్యం నిల్వల్లో ఏవైనా అవకతవకలు జరిగితే, అవి ఏ కొనుగోలు కేంద్రం ద్వారా కేటాయించబడ్డాయన్నది సులువుగా నిర్ధారణ చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతుకు నష్టం వాటిల్లకుండా, ఇబ్బందులు ఎదురవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు.వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర క్రాంతి వల్లూరు, జిల్లా ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టర్ మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, డీఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి సివిల్ సప్లైస్ డీ.ఎం కొండలరావు, మార్కెటింగ్ శాఖ అధికారులు , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com